

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు ఆర్బికెలో నాబార్డు సహకారంతో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం మన గ్రామం - మన విశ్వవిద్యాలయం కార్యక్రమంలో నోడల్ అధికారి కెఎస్వి ఎస్ఎన్.మూర్తి ఫిక్స్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, డ్వాక్రా రుణాలు, గోల్డ్ లోన్స్, జగనన్నతోడు, జెఎల్జి అటల్ పెన్షన్ యోజన, హౌసింగ్ లోన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ బి.నాగేశ్వరరావు, సిఇఇ ఆర్కె.జనార్ధన్ రెడ్డి, ఆర్బికె సుబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నోడల్ అధికారి మూర్తి

మౌలానా సేవలు చిరస్మరణీయం

- కలెక్టర్ హిమాన్షు శుక్లా
- ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

భారతదేశ మొట్ట మొదటి విద్యా శాఖమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. జాతీయ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శుక్లా మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ మొట్ట మొదటి విద్యా శాఖమంత్రిగా పని చేశారని, ఆయన గ్రామీణ పేదలను విద్యావంతులుగా చేయాలని చెప్పేవారన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా, మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా కూడా పాటించడం పరిపాటిగా వస్తోందన్నారు. కనీసం ప్రాథ మిక విద్యను స్వీకరించడం అనేది ప్రతి ఒక్క వ్యక్తికి ఉండే జన్మహక్కు ని ఇది ఉంటే గానీ పొందిగా తన విధులను పూర్తిచేయలేని భావించిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు మాట్లాడుతూ జాతీయ విద్యాదినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబరు 11న నిర్వహిస్తామని, స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి అయిన మౌలా నా అబుల్ కలామ్ ఈ సందర్భంగా అన్ని విద్యాసంస్థలు విద్యపై సదస్సులు, వ్యాస రచన, ఉపన్యాస పోటీలు, శిక్షణా శిబిరాలు నిర్వహిస్తారని అన్నారు. అక్షరాస్యత ప్రాముఖ్యత, ర్యాలీలు నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ రమణకుమారి, వికాస అవుట్ సోర్సింగ్ జిల్లాఇన్చార్జి రమేష్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నా రు.**అమలాపురం** అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని టిడిపి మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెంలోని ఉర్దూ పాఠశాల్లో వున్న ఆయన విగ్రహానికి అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జియం హరీష్ బాలయోగి, మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హరీష్ బాలయోగి ఏర్పాటు చేసిన 10 కేజీల కేక్ కట్ చేశారు. అనంతరం పాఠశాల్లో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎండి బషీర్, రాజా అబ్బాస్ , అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.


మౌలానా చిత్రపటానికి పూలమాల చేస్తున్న కలెక్టర్ శుక్లా



ఉర్దూ పాఠశాల్లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అలీ బేగ్‌కు ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుని అవార్డు

ప్రజాశక్తి - మామిడికుదురు

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఎపి ఉర్దూ అకాడమీ వారిచే ఎంపి ప్రైమరీ స్కూల్ ఈదరాడ ఉపాధ్యాయుడు ఆగా మొహమ్మద్ అలీ బేగ్ బెస్ట్ ఉర్దూ టీచర్ అవార్డు అందుకున్నారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం డిప్యూటీ సిఎం, మైనారిటీ వెల్ఫేర్ మంత్రి అంజద్ బాషా, స్థానిక ఎంఎల్ఎ ముస్తఫా చేతుల మీదుగా ఈ అవార్డును బేగ్ స్వీకరించారు. వారితో పాటు జాకీర్ ఉన్నీషా బేగమ్, ఎంపి కోఆపరేటివ్ స్కూల్ రాజోలు ఉపాధ్యాయులు కూడా అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీత ఆలీ బేగ్‌ను మామిడికుదురు ఎస్టియు అధ్యక్షులు కె. వీరరాఘవరావు, కార్యదర్శి కె.కల్యాణ్ బాబు, ఫైనాన్స్ సెక్రటరీ సయిాద్ రోహీ శుభాకాంక్షలు తెలిపారు.


గుంటూరులో అవార్డు అందుకున్న అలీ బేగ్

ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి -యంత్రాంగం

జిల్లా పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు సందర్శించారు. పలుచోట్ల కళ్లాల్లో ధాన్యాన్ని అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. **రామచంద్రపురం** రైతులు ఆర్బికెల ద్వారా ధాన్యాన్ని త్వరగా విక్రయించాలని జెసి ధ్యానచంద్ర విజ్ఞప్తి చేశారు. ఆయన కె.గంగవరం మండలంలోని పాణింగపల్లిలో శుక్రవారం ఆర్బికెను సందర్శించారు. అదేవిధంగా రైతు పొలాలోకి వెళ్లి అక్కడ రోడ్డెన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం జెండా ఊపి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుకు పంపించారు. ఆయన మాట్లాడుతూ వాతావరణం అనుకూలంగా లేనందున రైతులంతా త్వరగా ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలన్నారు. ఇప్పటికే 330 ఆర్బికెల్లో ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించిందన్నారు. తేమ అధికంగా లేకుండా చూడాలని 17 శాతం క్షేమం ఉంటే మంచి ధర వస్తుందని, ఈ విషయాన్ని టెక్నికల్ అసిస్టెంట్లు వ్యవసాయ సహాయకులు రైతులకు తెలియజేయాలన్నారు. ఆర్బికెలో అవసరమైన ధాన్యం సంచులను అందుబాటులో ఉంచాలని తహశీల్దార్ వైద్యనాథ్ శర్మకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ, మండల అధ్యక్షులు పంపన నాగమణి, మండల ఉపాధ్యక్షులు నీతి పూడి మధుబాల, గ్రామ సర్పంచ్ చీకట్ల సునీత గోపాలం. వైసిపి నాయకులు, ఎంపిడిఒ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** లొల్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎపి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ విసి, మేనేజింగ్ డైరెక్టర్ వీర పాండ్యన్, జిల్లా జాయింట్ కలెక్టర్ హెచ్.సి. ధ్యానచంద్ర శు క్రవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, దళారుల చేత మోసపోకుండా రైతు కళ్లలలో ఉన్న ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆత్రేయపురం మండలంలో ఇప్పటి వరకు 140 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామారావు అధికారులకు తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా సివిల్ సప్లైస్ అధికారిణి తులసి, వ్యవసాయ అధికారి పట్టాభిరామయ్య తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** రైతు పండించిన ధాన్యాన్ని అమలాపురం ఆర్డిఒ బి.వసంత రాయుడు శుక్రవారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఉప్పలగుప్తానికి చెందిన రైతు మోటూరి మురళి పండించి, నూర్పిడి చేసిన ధాన్యాన్ని ఆర్డిఒ స్వయంగా పరిశీలించారు. తేమ 17 శాతం ఉంటేనే కొనుగోలు చేస్తామన్నారు. ఆర్.బి.కె ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు ఆర్ డి ఒ తెలిపారు. ఆయన వెంట తహశీల్దార్ జె.వెంకటేశ్వరి, మండల వ్యవసాయ అధికారి జి.కుమార్ బాబు తదితరులు ఉన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలులకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి జి.కుమార్ బాబు కోరారు. ఉప్పలగుప్తంలో శు క్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని వ్యవసాయాధికారి కుమార్ బాబు నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ ఒక్క రైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువ అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. **అమలాపురం రూరల్** పాలగుమ్మి గ్రామంలో తహశీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి కల్లాల వద్ద ధాన్యం సేకరణను అమలాపురం ఆర్డిఒ వసంత రాయుడు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీ పల్లవి, మండల వ్యవసాయ అధికారి కె. ధర్మ ప్రసాద్, గ్రామ సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **అలమూరు** ధాన్యం కొనుగోలు కేంద్రాలను(పిఎసి) తప్పక వినియోగించుకోవాలని సర్పంచ్ కందిబోట్ల శ్రీను, సొసైటీ చైర్పర్సన్ గుత్తుల వెంకటరమణ, ఉప సర్పంచ్ చల్లా సుబ్రహ్మణ్యం అన్నారు. నర్సిపూడి ఆర్బికెల వద్ద పిఏసిని సిఇఒ జి.కొండలరావుతో కలిసి వారు శుక్రవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని వారు రైతులకు సూచించారు.కార్యక్రమంలో సిబ్బంది, సొసైటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** ధాన్యాన్ని విక్రయించిన రైతుకు సకాలంలో గిట్టుబాటు ధరను చెల్లించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వై.ఆనందకుమారి అన్నారు. శుక్రవారం తాతపూడి, కపిలేశ్వరపురం, అంగర గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ అమలులో తహశీల్దార్ పి.చిన్నారావు, వ్యవసాయాధికారి కెవిఎస్.రమేష్ కుమార్లతో మాట్లాడారు. వలంటీర్లు రైతు వద్దకు వెళ్లి కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.


పాణింగపల్లి ఆర్బికెలో జెసి ధ్యానచంద్ర


ఉప్పలగుప్తంలో పాలంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డిఒ వసంతరాయుడు

ఈదరపల్లిలో 104 వైద్య శిబిరం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఈదరపల్లి గ్రామ సచివాలయం-1 వద్ద శుక్రవారం 104 వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రాయుడు వరలక్ష్మి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ పేరిట గ్రామాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్టుగా ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యాధికారులకు ఆమె ఆదేశించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంఎల్‌హెచ్‌పి సెంటర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేరూరు పిహెచ్‌సి వైద్యాధికారి ఎం. శాంతిలక్ష్మి తో పాటు పలువురు వైద్యులు వైద్య సేవలు అందించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యదర్శి కె. వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్, ఎంఎల్‌హెచ్‌పి హెల్త్ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం

ఇఒపిఆర్‌డి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల ఇఒపిఆర్‌డిగా ఉన్నమట్ల స్పర్జన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన కోరుకొండ మండల ఇఒపిఆర్‌డిగా ఆయన పని చేశారు. ఆయన బదిలీపై ఐ.పోలవరం ఇఒపిఆర్‌డిగా బాధ్యతలు స్వీకరించారు.ఐ పోలవరం గ్రామ పంచాయతీ సెక్రటరీ భారతి గోవిందరావు ఇప్పటి వరకు ఇన్ ఛార్జ్ ఇఒపిఆర్‌డిగా కొనసాగారు. ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఎ.లక్ష్మీరెడ్డి, సిబ్బంది తదితరులు ఇఒపిఆర్‌డిని కలిసి అభినందనలు తెలిపారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన

ప్రజాశక్తి -ఆత్రేయపురం

జగనన్న హౌసింగ్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. శుక్రవారం కట్టుంగ గ్రామ పంచాయతీ పరిధిలో జగనన్న హౌసింగ్ కాలనీలో గృహ నిర్మాణాలను ఆమె సర్పంచి కరుటూరి బ్రహ్మాజీ తో కలిసి పరిశీలించారు. లేఅవుట్ లో గ్రావెల్ రోడ్ల నిర్మాణం, ఎలక్ట్రిసిటీ తదితర మౌలిక సదుపాయాల కల్పన చేసి, అభివృద్ధి చేయడం జరిగిందనీ, గృహ నిర్మాణ మంజూరు ఉత్తర్వులు పొందిన లబ్ధిదారులందరూ నిర్మాణాలు మొదలు పెట్టాలనీ, వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని అన్నారు.. అనంతరం ఆర్బికె కేంద్రాన్ని సందర్శించారు. ఇఒపిఆర్‌డి శ్రీనివాస్, హౌసింగ్ ఎఇ వెంకటరెడ్డి, డిఆర్‌డిఎ ఎపిఎం అప్పలకొండ తదితరుల ఉన్నారు.

కార్టూన్ 'నిజం'



రహదారుల సమస్యతో ఇబ్బంది పడుతున్నాం..

మంత్రి వేణుకు ప్రజల వినతి

ప్రజాశక్తి -రామచంద్రపురం


యర్ర పోతవరం గ్రామంలో రాళ్లగుంట వెళ్లే రహదారి.ప్రధాన రహదారి పాడై చాలా ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నామని రోడ్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ గ్రామస్తుల అభ్యర్థించారు. గడపగడపకూ.. కార్యక్రమంలో భాగంగా మంత్రి దృష్టికి పలు సమస్యలను గ్రామస్తులు తీసుకువచ్చారు యర్ర పోతవరం మెయిన్ రోడ్డు మరమ్మతె పనులు చేపట్టాలని గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి త్వరితగతిన పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. పంపన వారి పాలెం లో బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని వాసంశెట్టి లావణ్య మంత్రి దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి ఆర్టిసి రిక్వెస్ట్ స్టాప్ ను ఏర్పాటు చేస్తానని మంత్రి తెలిపారు. ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరాలని లక్ష్యంతో ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, జడ్పీటీసీ ఓ.రాజకుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, సర్పంచ్ పిల్లి రాంబాబు ఎంపీడీఓ శ్రీనివాస్ ,కె.గంగవరం తహసీల్దార్ వైద్యనాధ శర్మ. తదితరులు పాల్గొన్నారు.


గడప గడపకూ.. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణు

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -మండపేట

కేశవరంలో దళిత కాలనీలో పరిష్కారానికి కషి చేస్తానని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. శుక్రవారం కేశవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసేందుకు గ్రామానికి వచ్చిన తోటను కలిసిన దళిత నాయకులు కలిసి కాలనీలోని సిసి రోడ్లు, డ్రైన్స్ తదితర సమస్యలు వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించడంతో దళిత నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిపి ఉండమట్ల వాసు, నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, లారీ యూనియన్ ప్రెసిడెంట్ గంధం సూరిబాబు, దండు రామారావు, కంచుమర్తి ప్రసాద్ గారు నందికొల్ల డాక్టర్ బాబు పినిపే శేఖర్, తానంకి రాజు, గెద్దాడ సీతయ్య కొక్కిర కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


తోటతో మాట్లాడుతున్న నాయకులు

'రాష్ట్రానికి అన్యాయం చేసిన మోడీ'

ప్రజాశక్తి -మండపేట

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసారని ఎఐసిసి సభ్యుడు మండపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కామన ప్రభాకరరావు ఆరోపించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ విధానాలను ఎండగట్టారు. రాష్ట్రానికి పూర్తి అన్యాయం చేసింది నరేంద్ర మోడీయేనని ధ్వజమెత్తారు. నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. నాడు కాకినాడ బహిరంగ సభలో చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు తాము అంగీకారమని చెప్పి తీర్మానం చేసి రాష్ట్ర విభజనకు సహకరించారన్నారు. ఆంధ్రాలో బాబూ, జగన్, పవన్ కళ్యాణ్‌లు బిజెపితో జతకట్టినంత మాత్రాన ఏమీ లాభం ఉండదన్నారు. ఈ సమావేశంలో నూని మాచరరావు, మగ్గం జాకబ్ రాజు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎపి రాష్ట్రానికి చరిత్రలో ఎవరూ చేయనంత అన్యాయం చేశారని, రాష్ట్ర ప్రజలు ప్రధాని మోడీ విశాఖకు వస్తున్న సందర్భంగా వివిధ రూపాల్లో నిరసన తెలపాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగా గౌతమ్ ప్రజలకు పిలుపు నిచ్చారు. అంబాజీపేట కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గౌతమ్ తో పాటు కాంగ్రెస్ నేతలు నల్ల కండువాలు ధరించి నిరసన తెలుపుతూ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదాతో పాటు, ఎపి పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని అనేక అంశాలను కూడా మోడీ ప్రభుత్వం అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ప్రాణ త్యాగాలను చేసి సాధించు కున్న విశాఖ ఉక్కు కర్మాగారం లాభాల్లో నడుస్తున్నప్పటికీ దాన్ని ప్రవేటు వ్యక్తులకు అమ్మకానికి పెట్టడం మోడీ ప్రభుత్వం చేస్తున్న చారిత్రిక ద్రోహంగా రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి అనేరకాలుగా అన్యాయము చేస్తున్నప్పటికీ వైసిపి ప్రభుత్వం కనీసం ప్రశ్నించడం లేదన్నారు. ప్రధాని మోడీ పర్యటనలో నిరసనలు తెలపకుండా పోలీసులు ప్రజా సంఘాలను, పార్టీలను నిర్బంధించడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.. సమావేశంలో మండల అధ్యక్షులు నెల్లి వెంకట రమణ, పిసిసి సభ్యులు ములపర్తి మోహనరావు, మాచవరపు శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకరరావు


ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-ఐ.పోలవరం

స్కూల్ గేమ్స్‌లో భాగంగా ఈనెల 9,10 తేదీల్లో అండర్-14, 17 బాల బాలికల విభాగాల్లో జెడ్‌పి బాలుర, బాలిక ఉన్నత పాఠశాలల్లో ఎంపికలు జగాయి. ఈ ఎంపికల్లో ఐ పోలవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వేగిరాజునారాయణరాజు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-14,17 బాలుర విభాగంలో, బాలికల విభాగంలో వివిధ పోటీల్లో పలువురు విద్యార్థులు జిల్లాస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడలకు ఎంపికైనారు. వీరిని సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షులు దంతులూరి రాఘవరాజు, విద్యా కమిటీ చైర్మన్ రేవు సౌరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వీధి సురేష్ బాబు తదితరులు అభినందించారు.



గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

డ్వాక్రా గుర్తింపు కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం బోడసకు లో వైఎస్ఆర్ క్రాంతి పథకం ద్వారా ఐడెంటి కార్డులు డ్వాక్రా సంఘ సభ్యులకు సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి శుక్రవారం అందజేశారు. సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి డ్వాక్రా సభ్యురాలు గుర్తింపు ఐడి కార్డ్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా యానిమేటర్ నక్క బేబీ, గెద్దాడ లక్ష్మి పలు గ్రూపులకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

అవినీతి లేని సమాజం కోసం పోరాటం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అవినీతిలేనిసమాజానికైవిద్యార్థులుపోరాడాలని జిల్లా పిడిఎస్ యు అధ్యక్షుడు బి.సిద్ధూ పిలుపునిచ్చారు. రామచంద్రపురం లో పిడిఎస్‌యు మూడవ మహాసభ శుక్రవారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఆర్.తిరుపతి రావు ముందుగా విద్యార్థి అమర వీరులు జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాదు, శ్రీపాద శ్రీహరి, చేరాలు, స్నేహ లత రెడ్డి,బత్తుల రంగవల్లి, కోలా శంకర్ తదితరలకు సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘంజిల్లానాయకులు జి. సూరిబాబు, రామచంద్రపురం డివిజన్ సీనియర్ న్యాయవాది గాలింకి చిట్టిబాబు, అంబటి కష్ణ, బహుజన ఆర్మీ కె. నవీన్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



మండల వ్యవసాయ సమావేశంలో మాట్లాడుతున్న బొంతు రాజేంద్రప్రసాద్

ఇకెవైసి నమోదైతేనే పిఎం కిసాన్ లబ్ధి

ప్రజాశక్తి-అయినవిల్లి

పిఎం కిసాన్ లబ్ధి పొందే రైతులు తప్పనిసరిగా ఇకెవైసి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వై.శోభ తెలిపారు శుక్రవారం మండల కార్యాలయంలో అగ్రికల్చర్ అడ్వైజరి బోర్డు మీటింగ్ నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి బొంతు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎం కిసాన్ లబ్ధి పొందే ప్రతి రైతు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని, ప్రతి గ్రామం నుంచి ఎఎబి చైర్మన్ మండల స్థాయి మీటింగులకు రైతుల హాజరు కావాలని కోరారు. ప్రతి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తామని తప్పనిసరిగా రైతుల హాజరుకావాలన్నారు. అలాగే ప్రతి పొలంబడి నందు ఒక రైతు చొప్పున ప్రకతి వ్యవసాయం చేయాలని ఆయన అన్నారు. ప్రతి రైతు దగ్గర నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి ఆర్‌బికెకు ముగ్గురు వాలంటీర్ నియమించామని అన్నారు వారే స్వయంగా కళ్లాల్లోకి వెళ్లి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తారని ధాన్యం కొన్న 21 రోజులలో రైతులకు ఖాతాలు నిధులు జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సూపరింటెండెంట్ దీక్షితులు, ఎఇఒ మధు కుమార్, వ్యవసాయ, అనుబంధ శాఖ అధికారులు వ్యవసాయ సలహా మండలి సభ్యులు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

వచ్చే ఏడాది జనవరి లోగా అసంపూర్తి సర్కార్ భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసే విధంగా గ్రామ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని అమలాపురం డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్(డిఎల్‌డిఒ) కె.విజయ్ థామస్ ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు, కార్యదర్శులతో అభివద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వివరాలన ఆడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు, వివిధ రకాల సేవలు పల్లె ప్రజల ముందుకు తేవాలన్నారు. ముగింపు దశలో ఉన్న వివిధ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని సంబంధిత గుత్తేదారులకు సహకరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో కార్యదర్శులు సంజీవ రెడ్డి, శ్యామ్ సుందర్, సుబ్బారావు, మోక్షంజలి, రేణుక, రాజు, సత్యనారాయణ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎల్‌డిఒ థామస్

యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి -రామచంద్రపురం

విద్యా దినోత్సవ వేడుకల్లో భాగంగా యాంటీ ర్యాగింగ్‌పై రామచంద్రపురం డిగ్రీ కళాశాల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ కేసి సత్యలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల క్రమశిక్షణ, యాంటీ ర్యాగింగ్, సెల్ఫ్ డిఫెన్స్, విద్యా చట్టాలపై అవగాహనను కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వై.పద్మజ, ఉషశ్రీ నాగమల్లిక, తదితర అధ్యాపకలు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ సురేష్‌బాబు


రైతులతో చర్చిస్తున్న దవులూరి దొరబాబు

సమస్యల పరిష్కారానికి 'పల్లె నిద్ర'


ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

గ్రామంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎపి స్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు చెప్పారు. ఉండూరులో శుక్రవారం నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు చెప్పిన సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, గ్రామ సర్పంచ్ సత్యాడి ధనలక్ష్మి, ఉప సర్పంచ్ కొప్పిరెడ్డి రాధాకృష్ణ, వైసిపి మండల అధ్యక్షులు తాటికొండ అచ్చిరాజు (బాబ్జి), పలువురు మున్సిపల్ కౌన్సిలర్‌లు, వైసిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవరత్నాలు ప్రజలకు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి శుక్రవారం 10వ డివిజన్ దుమ్ములపేటలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, అధికారులు, మాజీ కార్పొరేటర్లతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లారు. మూడున్నరేళ్ల ప్రభుత్వ పాలనలో అమలు చేసిన నవరత్న పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడే ఉన్న అధికారుల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిఇ మాధవి, వాసుపల్లి కృష్ణ, గద్దేపల్లి దాసు, తిరిది జగన్నాథం, రాంబాబు, ఎరుపల్లి సీతారామ్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 14 నుంచి 20 వ తేదీ వరకు జరిగే జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను శుక్రవారం వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు మాట్లాడుతూ ఈ ఉత్సవాలను 14న మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ప్రారంభిస్తారని, ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పాల్గొంటారన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ, 17న కవి సమ్మేళనం, 18న విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు,19న మహిళా దినోత్సవం, 20న జరిగే ముగింపు సభలో విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న సిఐ శివగణేష్

ఎంపిఎస్‌లో క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -మండపేట

స్థానిక మండపేట పబ్లిక్ స్కూల్ లో వార్షిక క్రీడా పోటీలను సిఐ శివ గణేష్ శుక్రవారం ప్రారంభించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు నిర్వహించిన పెరేడ్ లో ఆయన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలోను రాణించాలన్నారు. క్రీడలు చదువునకు అదనపు అర్హత అన్నారు. క్రీడా పతా కాన్ని స్కూల్ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి భవాని

ద్రాక్షారామంలో 'ఫ్యామిలీ డాక్టర్'

ప్రజాశక్తి -రామచంద్రపురం

ద్రాక్షారామ పంచా యతీ కార్యాలయము వద్ద శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎంపిపి అంబటి భవాని ప్రారంభించారు. సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోని పేదలు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నిడి వెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు, డాక్టర్ ప్రశాంతి, 104 డాక్టర్ కె. రజిత, సిహెచ్ఒ బి.వీరవేణి, ఎంపిహెచ్ఒ గోవిందబాబు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి - ఆలమూరు


మాట్లాడుతున్న డిఇ వర్మ

విద్యుత్ ఉద్యోగులు, వినియోగదారులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించ వచ్చునని రామచంద్రపురం డిఇ ధాట్ల శ్రీధర్ వర్మ అన్నారు. ఆలమూరు విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక టిటిడి కల్యాణమండపంలో విద్యుత్ సిబ్బందికి, భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు మండపేట ఎడిఇ జి.తిరుమలరావు, ఇంచార్జి ఎఇ వై.లక్ష్మిలతో కలసి వర్మ నిర్వహించారు. వారు మాట్లాడుతూ గృహాలకు వైరింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా ఎర్త్ ను ఉపయోగి ంచాలన్నారు. అలాగే విద్యుత్ లైన్లలో సమస్యలు తలెత్తినప్పుడు సత్వరమే విద్యుత్ అధికారులను సంప్రదించాలన్నారు. నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయడం తోపాటు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ వి.సత్యనారాయణ, లైన్ మెన్లు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే మెరుగైన పారిశుధ్యం

ప్రజాశక్తి-కాకినాడ కార్పొరేషన్

మెరుగైన పారిశుధ్య నిర్వహణలో ప్రజల సహకారం ఉంటేనే ఆశించిన ఫలితాలు సాధ్యమని అదనపు కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఐదో సర్కిల్ 16, 19 డివిజన్‌లో గోళీలపేటలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తడి- పొడి చెత్త సేకరణ తీరును పరిశీలించారు. చెత్తను విభజించి ఇచ్చేందుకు వీలుగా మూడు డస్ట్ బిన్లను సమకూర్చామని, చెత్తను విడివిడిగా వాటిల్లోనే వేయాలని సూచించారు. అవగాహనా లేమి వల్ల అక్కడక్కడా చెత్తను కలిపి ఇవ్వడం, రోడ్లపై వేయడం, మరి కొంతమంది డ్రైనేజీల్లో వేస్తున్నారన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

'టిడిపి బలోపేతానికి కృషి చేయండి'

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

టిడిపి బలోపేతానికి కృషి చేయాలని పలువురు పిలుపు ఇచ్చారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం నేతలతో సమావేశం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తణుకు మాజీ ఎంఎల్ఎ అరిమిల్లి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం నాయకులకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడు చంద్రబాబు మాత్రమేనన్నారు.

కోరంగి ఫార్మసీలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - తాళ్లరేవు


కళాశాల విద్యార్థుల న్యాయ విజ్ఞాన ర్యాలీ

మండలంలోని కోరంగి ఫార్మసీ కళాశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ సేవా దినోత్సవాల్లో భాగంగా జిల్లా జడ్జి పి.కమలాదేవి ఆదేశాల మేరకు సీనియర్ న్యాయవాది డాక్టర్ వైడి.వసంత ఆధ్వర్యంలో కళాశాల నుంచి కోరంగి పోలీస్ స్టేషన్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ పి.కనకరాజు, డైరెక్టర్ చిట్టూరి కలికిమూర్తి, ప్రిన్సిపల్ బి.భవాని, ఎఒ మాల సిబ్బంది పాల్గొన్నారు.

స్వమిత్వా సర్వేపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-పెదపూడి

గ్రామాల్లో రోడ్లు, వీధులు, గృహాలు మొదలగు వాటిని డ్రోన్ కెమెరాతో చేస్తున్న స్వమిత్వా సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణ సత్యరెడ్డి తెలిపారు. కాండ్రేగులలో శుక్రవారం సచివాలయ కార్యదర్శులు చేస్తున్న స్వమిత్వా సర్వేను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వందేళ్ల క్రితం చేపట్టిన సర్వేను మరల కేంద్ర ప్రభుత్వం సర్వే చేస్తోందన్నారు. సర్వే అధికారులు సకాలంలో నిబంధనలు ప్రకారం సర్వేను పూర్తి చేయాలన్నారు. ఏమైనా సూచనలు, సలహాలకు తమను సంప్రదించాలన్నారు. సచివాలయం కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలని వైసిపి నేత ఫిర్యాదు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

తనకు ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గంగా భవాని భర్త, వైసిపి నేత గవర నాగేశ్వరరావు శుక్రవారం పోలీసులను ఆశ్రయించారు. గురువారం కొత్తపల్లిలో విశ్రాంతి భవనం ప్రారంభం అనంతరం మాదిరెడ్డి దొరబాబుతో తనకు వివాదం నెలకొందని, ఈ వివాదంలో తనకు మద్దతుగా ఉన్నందుకు కొత్తపల్లి గ్రామానికి చెందిన గింజల శ్రీనుపై ఉప్పాడ పాత పంచాయతీ ఆవరణలో ఐదుగురు దాడికి పాల్పడ్డారని, పైగా తన సోదరుడైన రాంబాబుకు దొరబాబు ఫోన్ చేసి బెదిరించినట్టు తెలిపారు.

పెద్దాపురంలో ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం 28వ వార్డు పరిధిలో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించినట్లు సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు తెలిపారు. సానిటరీ మేస్త్రీల ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది అందరూ ఈ వార్డు పరిధిలోని అన్ని వీధుల్లో సంపూర్ణ పారిశుధ్య పనులు నిర్వహించారన్నారు. రోడ్లను పరిశుభ్రం చేయడమే కాక అన్ని డ్రైన్లనూ పరిశుభ్రం చేశారన్నారు. ఈ పనులను ఆ వార్డు కౌన్సిలర్ పప్పుల దుర్గ పరిశీలించారన్నారు.

ఘనంగా నాయకుల పుట్టిన రోజు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పలగుప్తం పంచాయతీ చీకట్లపాలెంకు చెందిన చీకట్ల అబ్బాయి 86 వ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఆయన స్వగృహం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అబ్బాయి పాపాయమ్మ దంపతులు పుట్టినరోజు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు, అమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్, పిసిసి సభ్యురాలు, అయితాబత్తుల సుభాషిని, మాజీ ఎంపిపి జోగి అర్జునరావు కాంగ్రెస్ నాయకులు వంటెద్దు బాబి, దోనిపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొని అబ్బాయి పాపాయమ్మ దంపతులను సత్కరించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం భీమనపల్లిలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ ఇంటి వద్ద లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పుట్టినరోజు కేక్ ను రమణబాబు అభిమానులు ,పార్టీ కార్యకర్తలు మధ్య కట్ చేశారు.

హత్య కేసులో ఇద్దరికి జైలు, జరిమానా

ప్రజాశక్తి- కరప/కాకినాడ కార్పొరేషన్

హత్యా నేరం రుజువుకావడంతో ఇద్దరు నిందితులకు జీవితఖైదు, ఒక్కొక్కరికీ రూ.5వేల జరిమానా, అంతేకాకుండా నేరాన్ని కపిపుచ్చినందుకు గాను మరో 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 5000 జరిమానా విధిస్తూ శుక్రవారం 4 వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు తీర్పునిచ్చింది. ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వివరాలు ఇవి.. కరప గ్రామం పేకేటి సూర్యనారాయణకు పేపకా యలపాలెంకు చెందిన నాగలక్ష్మితో 2019లో వివాహమైంది. అయితే ఆమెకు వివాహానికి ముందే యువకుడు కర్రి రాధాకృష్ణతో సంబంధం ఉంది. అయితే ఒక పథకం ప్రకారం పెనుగుదురు గ్రామం లేఅవుట్లో సూర్యనారాయణ హత్య చేసి పంట బోదులో నెట్టి వేయడంతో ఈ విషయాన్ని మృతిని భార్య పేకేటి నాగలక్ష్మి కప్పి పుచ్చి ప్రియుడు రాధాకృష్ణకు సహకరించింది. దీనిపై మృతుని అన్నయ్య అయిన పేకేటి సత్తిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ అప్పలరాజు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. సిఐ పి.ఈశ్వరుడు ఈ కేసును దర్యాప్తు చేశారు. నిందితుపై జిల్లా నాలుగవ అదనపు సెషన్స్ కోర్టు లో సిఐ ఆకుల మురళీకృష్ణ చార్జిషీటు దాఖలు చేశారు. సాక్షాధారాలు పూర్తిగా రుజువు కావడంతో సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.కమలాదేవి పైవిధంగా తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరఫున వాదించిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వై. ప్రశాంతి కుమారి తదితరులను జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రబాబు అభినందించారు.

స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు నిరసనగా ర్యాలీ

ప్రజాశక్తి - సీతానగరం

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు నిరసనగా శుక్రవారం సీతానగరంలో సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో నల్లజెండాలతో ఈ ర్యాలీ జరిగింది. వీరబాబు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను విరమించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.చిట్టిస్వామి, నాగరాజు, డి.పాపారావు, జి.అబ్బులు, రామకృష్ణ పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

విలసవిల్లి పంచాయితీ గోకనవిల్లి లో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.6.5లక్షల వ్యయంతో నిర్మించనున్న వాటర్ పైప్‌లైన్ నిర్మాణ పనులు, పంప్ హౌస్ నిర్మాణ పనులకు సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటి అధ్యక్షులు సలాది సతీష్, గ్రామ పెద్దలు జంగా నాగమణి, ముషిని లింగేశ్వరావు, జంగా నాగేశ్వరావు బీర వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి దాసరి కృష్ణాజి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వి.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ ఊర్మిళా

పలుచోట్ల ఉపాధి హామీ గ్రామ సభలు

ప్రజాశక్తి -యంత్రాంగం

ఉజిల్లాలో పలుచోట్ల ఉపాధి హామీ గ్రామసభలు శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టే పనులను వివరించారు. **కపిలేశ్వరపురం** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు వంద రోజులు పని కల్పించాలని గ్రామ సర్పంచ్ నాతి గవరయ్య అన్నారు. శుక్రవారం అద్దంకి వారిలంక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్ శీలం రమాదేవి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో చేపట్టవలసిన ప్రణాళిక నివేదికను గ్రామ సభల్లో వివరించి వాటిపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సాకా శ్రీనివాస్, ఉప సర్పంచ్ గొల కోటి త్రిమూర్తులు, గ్రామ ప్రధాన కార్యదర్శి నాతి పట్టాభి, తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి** గ్రామాల్లో గుర్తించిన ఉపాధి హామీ పనులను సక్రమంగా నిర్వర్తించాలని సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్ అన్నారు. శుక్రవారం విలస గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం పై నిర్వహించిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు 2023-24 సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో చేపట్టవలసిన ప్రణాళిక నివేదిక వివరించారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ బి.ఆది శంకరం, ఉపాధి మేట్లు, పంచాయతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** సోంపల్లి, కూనవరం,శివకోటి గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులను పి.గన్నవరం క్లస్టర్ ఇంచార్జి ఎపిడి ఎండి.నాగ ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పెంచాలని, ఉపాధి హామీ కూలీలు ఉదయం ఎనిమిది గంటలలోపు హాజరు అవ్వాలన్నారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -అయినవిల్లి

అయినవిల్లి గ్రామ పెదపేట ఎంపిపి పాఠశాల్లో శుక్రవారం విద్యార్థులకు జలజీవన్ మిషన్, చేతుల పరిశుభ్రతపై కోనసీమ సేవ మండలి పి గన్నవరం డివిజన్ కోఆర్డినేటర్ బి.చందు, జి.సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత, హ్యాండ్ వాష్ గురించి పలు అంశాలను వివరించారు. హెచ్ఎం బి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికే ఎఎన్ఎమ్ టి.లీలా కామేశ్వరి, ఆశ వర్కర్ వై.ధనలక్ష్మి దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి విశ్వరూప్‌నకు ఘన స్వాగతం

ప్రజాశక్తి -అమలాపురం


మంత్రి విశ్వరూప్‌కు గజమాలతో సత్కారం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ శుక్రవారం జిల్లాకి విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ముంబైలో హార్ట్ బైపాస్ సర్జరీ చేయించుకుని హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటున్న మంత్రి విశ్వరూప్ రెండు నెలల తరువాత సొంత నియోజకవర్గం అమలాపురం స్థానిక కాటన్ అతిథి గృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ పూలమాలతో ఘన స్వాగతం పలిపారు. **అయినవిల్లి** మంత్రి పినిపే విశ్వరూప్ సతీసమేతంగా శుక్రవారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. హార్ట్ సర్జరీ చేయించుకుని హైదరాబాదులో చికిత్స పొందుతూ పూర్తిగా కోలుకుని స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా అయినవిల్లి విగ్నేశ్వర స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ముందుగా పి.గన్నవరం ఎంఎల్ఏ చిట్టిబాబు తదితరులు మంత్రికి ఘన స్వాగతం పలికారు


క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

క్రీడల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తాళ్లరేవు

నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సెయింట్ జోసెఫ్ హైస్కూల్ కరస్పాండెంట్ మేరీ గ్రేస్ అభినందించారు. ఇటీవల ముమ్మిడివరంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి అండర్ 14, అండర్ 17 బాలుర, బాలికల విభాగంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో షటిల్ బ్యాట్మంటన్‌లో జి.అఖిల్, పిస్.శ్యామలా అపూర్వ, ఖోఖోలో పి.భవిష్య అమత, ప్రేమ్ కుమార్, వాలీబాల్‌లో ఎస్.అభినవ వివేక్, పి.శ్రీవల్లి వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచి జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అరుణ, వ్యాయామ ఉపాధ్యాయులు సూర్యపాల్, ఉపాధ్యాయులు శ్యామల, మేరీరోజ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జలజీవన్ మిషన్‌లో రూ.కోటీ 13 లక్షలతో నిర్మించనున్న ఇంటింటికీ కుళాయి పథకానికి రక్షావారి పేటలో శంకుస్థాపన చేశారు. సిహెచ్‌సికి సంబంధించి బిసి హాస్టల్‌లో డెంగ్యూ వార్డు పక్కన ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ బ్యాంకును ఎంఎల్ఎ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి అరుణ, సుహాసినీదేవి, రెడ్డి బాబు, ఎంపిటిసి రచ్చ ముత్యాలు, చిట్టూరి లలిత పద్మ, నంది కోళ్ల శ్రీదేవి, ఎంపిపి రాయుడు సునీత, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, కుడుపూడి శివన్నారాయణ పాల్గొన్నారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఏలేశ్వరం

విశ్రాంత ఉపాధ్యాయుడు ఉద్దగిరి సోమరాజు తన తండ్రి జ్ఞాపకార్థం శుక్రవారం ఏలేశ్వరం ఆసుపత్రిలోని 60 మంది రోగులకు పాలు పండ్లు రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జిఎస్ఎస్‌కె.శైలజ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడివి.ప్రసాద్, తూమురౌతు గురవయ్య, గంప శరణ్, ఉడతల రమణారావు వైద్య సిబ్బంది ఉన్నారు.

నేరాలు ఘోరాలు


మృతదేహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

క్వారీల తవ్వకాల్లో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -రౌతులపూడి

క్వారీ తవ్వకాల్లో జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మరొక ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు ఇవి.. మల్లంపేట గ్రామ సమీపంలో తిరుపతమ్మ పేట వద్ద గల పెద్దగొడుపు కొండ ప్రాంతంలో శుక్రవారం క్వారీలో రాళ్ల తవ్వకాలు నిమిత్తం మల్లంపేట గ్రామస్తుడు గవిరెడ్డి నూకరాజు కూలి పనికి వెళ్లాడు. అయితే క్వారీ రాళ్ల తోస్తుండగా రాయి జారడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో అదే గ్రామానికి చెందిన రాయపు రెడ్డి భాస్కరరావు తో పాటు ఎస్ పైడిపల గ్రామానికి చెందిన గొంప శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన ప్రాంతానికి కోటనందూరు ఎస్ఐ స్వామి నాయుడు చేరుకొని ప్రమాదనికి గల కారణాలు స్థానికులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం రౌతులపూడి ప్రభుత్వా సుపత్రిలో ఉన్న గవిరెడ్డి నూకరాజు మృతదేహాన్ని ఎస్ఐ పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రి తరలించారు. నూకరాజుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. గాయాలు పాలైన వారిని మెరుగైన వైద్య సేవలు నిమిత్తం కాకినాడ తరలించారు.